
వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 8
గురువారం, ఆగస్టు 8, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు ప్రారంభం: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ సీతారామ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీలు పాల్గొన్నారు. సీతారామ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముందు వైరాలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# పతకానికి దూరమైన రెజ్లర్ వినేశ



**వినేశ్ ఒలింపిక్ కలకు విషాదాంతం**

**వంద గ్రాముల అధిక బరువుతో అనర్హత**

**దేశం ఆశలపై నీళ్లు**

పారిస్: వినేశ్ కల చెదిరింది. ఓ వంద గ్రాముల కారణంగా మొత్తం దేశం ఆశలు చిద్రమయ్యాయి. ఫైనల్ బౌట్‌కు కొన్ని గంటల ముందు బరువు చూసుకోగా.. తన బరువు విభాగం (50కేజీ) కన్నా 100 గ్రాములు ఎక్కువగా ఉండడం వినేశ్‌ను భీతిల్లేలా చేసింది. ఎక్కువ బరువ వల్ల ఆమె అనర్హతకు గురైంది. ఆ 100 గ్రాములు తగ్గించుకోవడానికి మరికొంత సమయం ఇవ్వాలని అధికారులను ఎంత బతిమాలినా ఫలితం లేకపోయింది. ఒలింపిక్ ఫైనల్ చేరిన భారత తొలి మహిళా రెజ్లర్‌గా చరిత్ర సృష్టించి, కనీసం రజతం ఖాయం చేసుకున్న వినేశ్.. అనర్హత కారణంగా రిక్తహస్తాలతో పారిస్ క్రీడల నుంచి నిష్క్రమించింది. బరువు తగ్గడానికి ఎన్నో ప్రయత్నాలు చేసిన ఆమెకు ఆఖరికి తీవ్రమైన డీహైడ్రేషన్‌తో క్రీడా గ్రామంలోని ఆస్పత్రిలో చేరాల్సివచ్చింది. భారత అధికారులు ఎన్నిసార్లు అప్పీళ్లు చేసినా, ఎంత నిరసన తెలిపినా.. ఫలితం మాత్రం మారలేదు. సెమీఫైనల్లో వినేశ్ చేతిలో ఓడిపోయిన క్యూబా బాక్సర్ గుజ్మాన్ లోపెజ్ ఫైనల్‌కు అర్హత సాధించింది. నిబంధనల ప్రకారం.. బరువు ఎక్కువగా ఉండి అనర్హతకు గురైన రెజ్లర్ తుది జాబితాలో అట్టడుగున ఉంటుంది. వినేశ్ అధిక బరువును తగ్గించడానికి చేయాల్సిందంతా చేశామని భారత బృందం ప్రధాన వైద్యాధికారి దిన్షా పర్దీవాలా చెప్పాడు. మంగళవారం ఇటలీ రెజ్లర్ లియుజ్జి కూడా ఇలాగే అధిక బరువు వల్ల అనర్హతకు గురైంది.

**ఇది ఆటలో భాగం**

"ఇది ఆటలో భాగం".. తనను కలిసిన కోచ్‌లతో అనర్హతకు గురైన వినేశ్ అన్న మాటలివి. వినేశ్ చాలా ధైర్యంగా ఉందని మహిళల జాతీయ కోచ్ వీరేందర్ దహియా అన్నాడు. "వినేశ్ అనర్హత రెజ్లింగ్ బృందంలో ప్రకంపనలు సృష్టించింది. మేం వినేశ్‌ను కలిశాం. ఆమెను ఓదార్చడానికి ప్రయత్నించాం. 'దురదృష్టం. పతకం కోల్పోయాం. కానీ ఇది ఆటలో భాగం' అని మాతో చెప్పింది" అని చెప్పాడు. అనేక మంది ఐఓఏ అధికారులు కూడా ఆమెను కలిశారని దహియా అన్నాడు.



# జీనోమ్ వ్యాలీలోని వివింట్ ఫార్మా కేంద్రం విస్తరణ

## 1,000 మందికి ఉద్యోగావకాశాలు

**సీఎం రేవంత్‌రెడ్డితో చర్చల అనంతరం సంస్థ ప్రతినిధుల ప్రకటన**

**ఫార్మా గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం నెలకొల్పనున్న 'కార్నింగ్ ఇన్‌కార్పొరేటెడ్'**

హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 'వివింట్' ఫార్మా కంపెనీ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు రూ.400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. దీంతో దాదాపు 1,000 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం పెట్టుబడులకు సంబంధించి సంస్థ ప్రతినిధులు కీలక ప్రకటన చేశారు. ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీకి సంబంధించిన 'పరిశోధన, అభివృద్ధి కేంద్రం' ఉంది. సుమారు రూ.70 కోట్లతో నెలకొల్పిన ఈ కేంద్రంలో సదుపాయాలు కల్పించడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది. పరిశోధన, ఆవిష్కరణ కేంద్రంతో పాటు తయారీ యూనిట్, మౌలిక సదుపాయాల కల్పనకు జీనోమ్ వ్యాలీలో 5.5 ఎకరాలు కొనుగోలు చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా సంస్థ ముందుకు రావటం హర్షణీయం. లైఫ్‌సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అవసరమైన

- మిగతా 2వ పేజీలో

# జీవో 33తో రాష్ట్ర విద్యార్థులకు నష్టం జరగదు

**అదనంగా మరో 299 ఎంబీబీఎస్, 188 బీడీఎస్ సీట్లు**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**



హైదరాబాద్: తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ జారీ చేసిన జీవో 33 వల్ల రాష్ట్ర విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగదని ఆ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. తెలంగాణ విద్యార్థులకు అదనంగా సీట్లు లభించేందుకు వీలుగానే జీవో 33ను జారీ చేసినట్లు ఆయన బుధవారం 'ఎక్స్'లో స్పష్టం చేశారు. 9, 10 తరగతులు, ఇంటర్మీడియెట్ (11, 12 తరగతులు).. తెలంగాణ రాష్ట్రంలో చదివిన విద్యార్థులను మాత్రమే స్థానిక అభ్యర్థులుగా

## జీవో 33తో తెలంగాణ బిడ్డలకు అన్యాయం

2లో

**వైద్యవిద్య ప్రవేశాల్లో స్థానికేతరులుగా మారే ప్రమాదం**

**ఉన్నతాధికారులతో కమిటీ వేయాలి: హరీశ్‌రావు**



హైదరాబాద్: ఎంబీబీఎస్ అడ్మిషన్ల కోసం విడుదల చేసిన జీవో 33 కారణంగా తెలంగాణ బిడ్డలు స్థానికేతరులుగా మారే ప్రమాదముందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిపై అఖిలపక్షాన్ని పిలిస్తే సూచనలు ఇస్తామన్నారు. ఆయన బుధవారం తెలంగాణ భవన్‌లో విలేకరులతో



# వణికించిన వర్షం

## భద్రాచలంలో 2 గంటల్లోనే 6 సెంటీమీటర్ల వాన

**డ్రైనేజీ ప్రవాహంలో కొట్టుకుపోయి ఓ వ్యక్తి మృతి**

**గద్వాల జిల్లా గట్టులో అత్యధికంగా12.6 సెం.మీ.**

**కృష్ణా బేసిన్‌లో శ్రీశైలం, నాగార్జున సాగర్‌కు తగ్గిన వరద**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. మంగళవారం రాత్రి ప్రారంభమైన వాన.. బుధవారమంతా కొనసాగింది. కొన్ని చోట్ల అతి తక్కువ వ్యవధిలోనే భారీ వర్షం పడడంతో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. రోడ్లపైన నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వణికిపోయింది. ముఖ్యంగా భద్రాచలంలో రెండు గంటల వ్యవధిలోనే ఆరు సెంటీమీటర్ల వర్షం కురవడంతో రామాలయ పరిసరాలు, నిత్యాన్నదాన సత్రంలోకి మీటరు మేర వర్షపు నీరు చేరింది. రామాలయం పడమర మెట్ల వైపు నుంచి ఆలయంలోకి ప్రవేశించేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

చప్టా దిగువ ప్రాంతంలోని విస్తా కాంప్లెక్స్ స్లూయిజ్ వద్దకు భారీ వరద చేరడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రామాలయం సమీపంలోని కుసుమ హరినాథబాబా కల్యాణ మండపం ఒక వైపునకు ఒరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ శిథిలాలు ఇళ్లపై పడకుండా ఇనుప వైర్లు, పుల్లీల సహాయంతో చర్యలు చేపట్టారు. పట్టణంలోకి నీరు చేరడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిని మోటార్ల ద్వారా తోడి గోదావరిలోకి పంపాలని అధికారులకు సూచించారు. కాగా, భద్రాచలానికి చెందిన సున్నం సతీష్(45) ప్రమాదవశాత్తు డ్రైయినేజీలో పడి కొట్టుకుపోయాడు. రాత్రి 8 గంటల సమయంలో అతడి మృతదేహాన్ని ఎన్‌డీఆర్ఎఫ సిబ్బంది బయటకు తీశారు. మరోవైపు.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ భారీ వర్షం కురిసింది. సత్తుపల్లి మండలం గంగారంలో అత్యధికంగా 10.4, వేంసూరు మండలలో 6.6, పెనుబల్లిలో 5.9, ఖమ్మం అర్బన్‌లో 5.5 సెం.మీ. వర్షపాతం నమోదైంది.


సత్తుపల్లి మండలంలోని కిష్టారం-చెరుకుపల్లి, యాతాలకుంట-దిబ్బగూడెం, కొణిజర్ల మండలంలోని పల్లిపాడు-గుబ్బగుర్తి మధ్య వాగులు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సత్తుపల్లి రాజీవ్‌కాలనీలో రోడ్లపైకి భారీగా వరదనీరు చేరింది. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గరిమెళ్లపాడులో అత్యధికంగా 7.5సెం.మీ వర్షపాతం నమోదైంది. కిన్నెరసాని, తాలిపేరు ప్రాజెక్టులకు వరద పోటెత్తడంతో గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. గద్వాల జిల్లాలోని గట్టులో 12.6 సెం.మీ. వర్షం కురవడంతో చెరువులు,

- మిగతా 2వ పేజీలో

# రాష్ట్రంలోని హైవేలకు రూ.7,394 కోట్లు

## కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపు

హైదరాబాద్: రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, నిర్వహణకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.7,394 కోట్లు కేటాయించింది. పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రాలవారీగా ఆ శాఖకు కేటాయించిన నిధుల పద్దుల్లో ఈ విషయం పేర్కొంది. రహదారుల విస్తరణతోపాటు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, వంతెనల నిర్మాణానికి, రహదారి భద్రతకు ఈ నిధులు ఖర్చు చేయనున్నట్లు పేర్కొంది. ప్రాంతీయ రింగు రోడ్డుకు మాత్రం నిధులు కేటాయించలేదు. ఈ మార్గాన్ని ఏ పథకం కింద నిర్మిస్తారన్నది కేంద్రం ఖరారు చేయాల్సి ఉంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించేందుకూ నిధులు కేటాయించలేదు. రాష్ట్రంలోని 20 ప్రాంతాల్లో రెండు లేన్ల రహదారులను నాలుగు వరుసలకు విస్తరించేందుకు, మూడు ప్రాంతాల్లో నాలుగు వరుసలుగా ఉన్న జాతీయ రహదారిని ఆరు వరుసలకు విస్తరించేందుకు, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో చేపట్టిన ఫ్లైఓవర్ల పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించింది.



# చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖైరతాబాద్: చేనేత రంగం మన దేశ పురాతన సంపద అని, చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర చేనేత, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి చేనేత ప్రదర్శనను ప్రారంభించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులకు ఎంపికైన 32 మంది డిజైనర్లకు ప్రతిభాపత్రం, జ్ఞాపికలు అందజేశారు. శాలువాలతో సత్కరించి ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. "నేతన్నల సృజనాత్మకత

- మిగతా 2వ పేజీలో

# బీఆర్ఎస్ విలీనం అంటూ దుష్ప్రచారం: కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు 7 : మరో పార్టీలో బీఆర్ఎస్ విలీనం అంటూ దుష్ప్రచారం చేయడం సరికాదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బుధవారం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకు వివరణ ఇవ్వాలని, లేదంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పాలనలో చేనేత కార్మికుల బతుకులు ఛిద్రమవుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఎన్డీయే హయాంలో తొలిసారి చేనేత వస్త్రాలపై జీఎస్టీ వేశారని, హ్యాండ్లూమ్

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 8 ఆగస్టు 2024



## ఢిల్లీ మాదిగ సభకు ఎంపీలను ఆహ్వానించిన ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్

వరంగల్ (వాయిస్ టుడే) ఆగస్టు 7: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాదిగ అమరవీరులకు అంకితం చేస్తూ అభినందన సభ నిర్వహిస్తున్నందున ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వేడి పాపయ్య నాయకత్వంలో ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించే అభినందన సభకు రావాలని ఢిల్లీలో సిపిఐఎం పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని వరంగల్ ఎంపీ కడియం కావ్యని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ని కలిసి సభకు రావాలని ఆహ్వానించిన ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్ ఆయన వెంట మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల యాదగిరి మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రమాద వశాత్తు పాలేరు వాగులో పడి వ్యక్తి మృతి

దంతాలపల్లి ఆగస్టు07(వాయిస్ టుడే):-దంతాలపల్లి మండలం దొనకొండ గ్రామం మీదుగా పాలేరు వాగులో ప్రమాద వశాత్తు కాలు జారి దొరపల్లి పెంటయ్య(50)అనే వ్యక్తి మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెళితే. స్థానిక ఎస్సై పి.రాజు చెప్పిన కథనం ప్రకారం మృతుడు మంగళవారం రోజున పంక్షన్ కోసం తమ బంధువుల ఇంటికి పొలుమళ్లకు వెళ్లి బుధవారం కాలినడకన తిరిగి వస్తుండగ దొనకొండ దగ్గర చెక్ డ్యామ్ దగ్గర కాలుజారి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయారని మృతుడి కుమారుడు దొరపల్లి యకస్వామి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు

వరంగల్ ఆగష్టు 07 (వాయిస్ టుడే) వరంగల్ తూర్పులో వివిద తెలుగు దినపత్రికలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన సంఘం ను ఏర్పాటు చేసుకున్నారు. బుధవారం శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసి దానికి అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా అలువాల సదాశివుడు, కో కన్వీనర్లుగా కొత్త రమేష్, బజ్జూరి ప్రభాకర్, కర్పునస్వామి చిన్నబాబు, మైదం వెంకన్న, బాదావత్ బాలాజీ, ఈద శ్రీనాథ్, ఈర్ల సురేందర్, మేరుగు ఆశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగ్‌ల పట్ల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అదే విదంగా తెలుగు దినపత్రికల జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజ%ౕ




## చేవెళ్ల ఎస్. సి డిక్లరేషన్ ను అమలు చేయాలి

### బిజెపి ఎస్ సి మోర్చా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

వరంగల్ ఆగష్టు 07 (వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అనుగుణంగా నిధులు కేటాయించేయాలని అంబేద్కర్ అభయ హస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు షెడ్యూల్ కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునః నిర్మాణం తదితర అంశాలకు రాష్ట్ర బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పిలుపు మేర వరంగల్ మండల రెవెన్యూ ఆఫీసు కార్యాలయం ముందు బుధవారం నాడు బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహసిల్దార్ ఇక్బాల్ కు మెమోరండం అందజేశారు.

## నూతన ఇంటి నంబర్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కి వినతి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 7 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలో 76 - జి. ఓ ద్వారా ఇంటి పట్టాలు పొందిన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్లు ఇవ్వకపోవడం వలన సింగరేణి యాజమాన్యం కరెంటు తీసి వేయడం జరుగుతుంది. దాని వలన బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇంటి నెంబర్లు ఇస్తానే కరెంట్ మీటర్ పొందడానికి వీలు అవుతుందన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ కి రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. సంబంధిత మునిసిపల్ కమీషనర్ కి ఆదేశాలు జారీ చేయవలసిందిగా కొరడమైనది. కొత్తగా ఇంటి నిర్మాణం చేసుకునే వారికీ కూడా ఇంటి పర్మిషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కి రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్, కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, గోసిక రమేష్, గడ్డం అశోక్ గౌడ్, కొమ్ముల సురేష్, నాయకులు నెల్లి రమేష్, సురాం బాణేష్, ఎలిగేటి శ్రీనివాస్, టి.పి.ఓ చంద్రశేఖర్, ఆర్ ఓ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# జీనోమ్ వ్యాలీలోని వివింట్ ఫార్మా కేంద్రం విస్తరణ

- మొదటిపేజీ తరువాయి



రాయితీలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తుంది" అని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "మా ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో కొత్త సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. వివింట్ ఫార్మా కొత్త తయారీ కేంద్రం ఏర్పాటు.. తెలంగాణలో లైఫ్‌సైన్సెస్ రంగం వృద్ధికి దోహదపడుతుంది" అని అన్నారు. ఈ సంస్థ ప్రధానంగా ఆంకాలజీ, క్రిటికల్ కేర్ విభాగాల్లో అత్యంత నాణ్యమైన ఇంజెక్టబుల్స్, ఔషధాలను ఉత్పత్తి చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అధునాతన తయారీ సామర్థ్యాలతో ఫార్మాసూటికల్ ఉత్పత్తులను అందిస్తుంది.

### తెలంగాణలో ఫార్మా గ్లాస్ ట్యూబ్‌ల తయారీ కేంద్రం

ప్రపంచంలో పేరొందిన 'కార్నింగ్ ఇన్‌కార్పొరేటెడ్' సంస్థ తెలంగాణలో కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి ముందుకొచ్చింది. నైపుణ్యాలతో పాటు పరిశ్రమల్లో సాంకేతిక ఆవిష్కరణలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు.. 'ఎమర్జింగ్ ఇన్నోవేషన్' గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రొనాల్డ్ వర్‌క్లీరన్ ఆధ్వర్యంలోని కార్నింగ్ ప్రతినిధుల బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో తెలంగాణ ప్రభుత్వానికి కార్నింగ్ సంస్థ సహకారం అందిస్తుంది. ఫార్మాసూటికల్, కెమికల్ రంగాల్లో అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం పంచుకుంటుంది. తెలంగాణలో ఫార్మాసూటికల్ గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం నెలకొల్పటంపై కార్నింగ్ కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. 2025 నుంచి కార్నింగ్ కంపెనీ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభిస్తామని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ యూనివర్సిటీ సహకారంతో డాక్టర్ రెడ్డీస్ లిమిటెడ్, లారస్ ఫార్మా లిమిటెడ్ నిర్వహిస్తున్న ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీ(ఎఫ్‌సీటీ) హబ్‌లోనూ కార్నింగ్ సంస్థ భాగస్వామ్యం పంచుకుంటుంది. ఫార్మాసూటికల్, కెమికల్ పరిశ్రమల్లో ఆవిష్కరణలతో పాటు.. ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీలో తగిన సహకారం అందిస్తుంది. కొత్తగా అందుబాటులోకి తెస్తున్న అడ్వాన్స్‌డ్ ఫ్లో రియాక్టర్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ అత్యాధునిక గ్లాస్ ట్యూబ్ తయారీ కేంద్రం ఫార్మా రంగం అభివృద్ధికి దోహదపడుతుంది. ఔషధాల ప్యాకేజింగ్ పరిశ్రమలో ఈ గ్లాస్ ట్యూబ్‌లను ఉపయోగిస్తారు. వీటి తయారీకి వినూత్నమైన వెలాసిటీ గ్లాస్-కోటింగ్ టెక్నాలజీని కంపెనీ వినియోగిస్తోంది.

# చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మొదటిపేజీ తరువాయి

దేశానికే గర్వకారణం. నేత కార్మికులు ప్రపంచంతో పోటీపడే పద్ధతులు నేర్చుకొని చేనేత ఉత్పత్తులను తయారు చేయాలి. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నకు చేయూతనివ్వాలి' అని పిలుపునిచ్చారు. ప్రతి చేనేత కళాకారుడికి సహకారం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చటానికి 2024-25 బడ్జెట్‌లో చేయూత పథకం కింద రూ.90 కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నెలకొల్పాలని నిర్ణయించినట్టు తుమ్మల వెల్లడించారు. అనంతరం.. చేనేత వస్త్రాలు ధరిస్తామంటూ మంత్రి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఆప్కో మాజీ ఛైర్మన్ మండల శ్రీరాములు, మాజీ డీఐజీ తేజ్‌దీప్ కౌర్, పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కందకట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

### చేనేతకు ప్రభుత్వ చేయూత: సీఎం రేవంత్‌రెడ్డి

మహిళా శక్తి గ్రూపులు, వివిధ శాఖల ద్వారా చేనేతను ప్రోత్సహించే కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు సీఎం బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామంలో ఓ సాధనంగా మారిన చేనేత.. నేటి తెలంగాణ పునర్నిర్మాణంలోనూ ప్రధానంగా నిలిచిందన్నారు. చేనేతకు పునరుజ్జీవం కల్పించడాన్ని ప్రభుత్వం బాధ్యతగా భావిస్తోందన్నారు.

# బీఆర్ఎస్ విలీనం అంటూ దుష్ప్రచారం: కేటీఆర్

- మొదటిపేజీ తరువాయి

బోర్డును రద్దు చేశారని, త్రిఫ్ట్ పథకం రద్దు చేశారని విమర్శించారు. నూలుపోగులపై రాయితీని 40 నుంచి 15 శాతానికి తగ్గించడం బాధాకరమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ పాలనలో చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు నేతన్నల సంక్షేమానికి పలు పథకాలను అమలు చేశారని తెలిపారు. రేవంత్ పాలనలో చేనేత రంగం మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరిచి, చేనేత రంగాన్ని గట్టెక్కించాలని డిమాండ్ చేశారు. నేతన్నలకు ఆయన ఎక్స్ వేదికగా జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వణికించిన వర్షం



(మొదటిపేజీ తరువాయి) కుంటల్లోకి నీళ్లు వచ్చాయి. వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలో 7.1, నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో 7.1, నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలంలో 6.4 సెం.మీ. వర్షం కురిసింది. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో 8.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఏటూరునాగారం మండలంలోని కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్‌లో భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పాకాల, ఆలిగేరు, కత్తెర, ముస్మి, పందింపుల వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.



# జీవో 33తో రాష్ట్ర విద్యార్థులకు నష్టం జరగదు

- మొదటిపేజీ తరువాయి

పరిగణించేలా తాజాగా జారీ చేసిన జీవో 33ను న్యాయశాఖ పరిశీలనకు పంపి న్యాయసలహా కూడా తీసుకున్నట్లు తెలిపారు. పునర్విభజన చట్టం ప్రకారం.. ఎంబీబీఎస్, బీడీఎస్‌లో 15 శాతం అన్ రిజర్వ్‌డ్ కోటా సీట్లు రెండు రాష్ట్రాల విద్యార్థులకు ఉమ్మడిగా అందుబాటులో ఉండేవని పేర్కొన్నారు. విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఆ 15 శాతం కోటా ఇప్పుడు పూర్తిగా తెలంగాణ విద్యార్థులకే దక్కుతుందన్నారు. ఇలా రాష్ట్ర విద్యార్థులకు 299 ఎంబీబీఎస్ సీట్లు, 188 బీడీఎస్ సీట్లు అదనంగా వచ్చాయని తెలిపారు.

'రాష్ట్ర విభజన జరిగి ఈ ఏడాది జూన్ రెండో తేదీ నాటికి పదేళ్లు పూర్తయినందున.. 2017లో ప్రభుత్వం ఇచ్చిన జీవో 114లోని క్లాజు 'బీ'ని తొలగించి 'ఏ'ని మాత్రమే కొనసాగిస్తూ.. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ జీవో 33ను జారీ చేసిందని గుర్తించాలి. ఈ జీవోలో క్లాజు ఏ ప్రకారం.. తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివిన వారిని స్థానిక అభ్యర్థులుగా పేర్కొన్నారు. క్లాజు ఏ వర్తించని వారి కోసం 'బీ' నిర్దేశించారు. క్లాజు బీ ప్రకారం.. పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లో ఆరో తరగతి నుంచి 12వ తరగతి మధ్య ఎక్కువ కాలం ఎక్కడ చదివితే ఆ ప్రాంత స్థానికత వర్తిస్తుంది. ఇదే జీవో ప్రకారం.. ఒక విద్యార్థి నాలుగేళ్లు తెలంగాణలో చదివి, మిగిలిన మూడేళ్లు ఏపీలోని ఎస్వీ, ఆంధ్రా యూనివర్సిటీల పరిధిలో చదివినా వారిని తెలంగాణ స్థానిక అభ్యర్థులుగానే గుర్తించేవారు. రెండు రాష్ట్రాల విద్యార్థులకు 15 శాతం కోటా ఉమ్మడిగా అందుబాటులో ఉన్నప్పుడు క్లాజు బీ అవసరమయ్యేది. ఇప్పుడది అనవసరం. జీవో 33 వల్ల తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందంటూ ప్రచారం చేయడం సరికాదు' అని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు.

# జీవో 33తో తెలంగాణ బిడ్డలకు అన్యాయం

- మొదటిపేజీ తరువాయి



మాట్లాడారు. 'తెలంగాణ రాకముందు 40 శాతం ఉద్యోగాలు స్థానికేతరులకు దక్కేవి. కేసీఆర్ 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా జీవో 124 తీసుకొచ్చారు. మా ప్రభుత్వ హయాంలో 2,850 ఎంబీబీఎస్ సీట్లను తొమ్మిది వేలకు పెంచాం. రాష్ట్రం ఏర్పడక ముందున్న కాలేజీల్లో మాత్రమే 15 శాతం ఓపెన్ కాంపిటిషన్ కోటా అమలు చేశాం. రాష్ట్రం వచ్చాక ఏర్పాటు చేసిన కాలేజీల్లో వంద శాతం సీట్లు తెలంగాణకే ఇచ్చాం. దీంతో మన విద్యార్థులకు అదనంగా 520 సీట్లు వచ్చాయి. ప్రైవేటు వైద్య కళాశాలల్లో బీ కేటగిరీ సీట్లు స్థానిక విద్యార్థులకే ఇవ్వాలని జీవో తెచ్చాం. దీంతో 24 కాలేజీల్లో తెలంగాణ పిల్లలకు 1,071 సీట్లు వచ్చాయి. విభజన చట్టంలో పాత నిబంధనకు 2024తో కాలం చెల్లిపోయింది. ఇంటర్‌కు ముందు విద్యాసంవత్సరం నుంచి వెనక్కి నాలుగేళ్లు ఎక్కడ చదివితే అదే లోకల్ అని ప్రభుత్వం కొత్త జీవోలో పేర్కొంది. ఏడేళ్లు అనే పాత నిబంధన తీసేసి నాలుగేళ్లు అంటోంది. దీని ప్రకారం ఇంటర్ వేరే రాష్ట్రంలో చదివితే తెలంగాణ విద్యార్థులు స్థానికేతరులు అయిపోరా? తెలంగాణ బిడ్డలు వేరే దేశాల్లో, రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ చదువుతున్నారు. ఈ నిబంధన ప్రకారం వాళ్లు పీజీ సీట్లకు నాన్ లోకల్ అయిపోరా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు. స్థానికత నిర్ధారణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులతో కమిటీ వేసి సమగ్ర విధానం రూపొందించుకోవాలి' అని సూచించారు.

### ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఐదుగురు రైతుల ఆత్మహత్యాయత్నాలా?

ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో ఒక్క నెలలోనే ఐదుగురు రైతులు ఆత్మహత్యలకు ప్రయత్నించడం, ఇద్దరు మరణించడం తీవ్రమైన అంశమని భారాస సీనియర్ నేత హరీశ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. "ముగ్గురు మంత్రులున్న జిల్లాలోనే రైతులకు ఈ దుస్థితి ఉందంటే.. రాష్ట్రంలో రైతుల తీరు ఎంత దారుణంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు రైతుల సమస్యలను తీర్చకపోగా.. వారిని కొత్త సమస్యల్లోకి నెట్టేస్తోంది" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# వైద్య సేవల విషయంలో రోగులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ఆగస్టు 07 (వాయిస్ టుడే) వైద్య సేవల విషయంలో రోగులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియా కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి ఎంజీఎం, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి , నర్సంపేట నూతన ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేసే పర్యవేక్షణ బాధ్యతపై జిల్లా కలెక్టర్ గా నాపై ఉందన్నారు. డాక్టర్లు విధులను నిర్వహించడంతో బాధ్యత పూర్తయినట్లు కాదన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా కలెక్టర్కు తెలియజేస్తే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. డాక్టర్లు చేయవలసిన విధులు బాధ్యతలు పట్ల ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత మానవీయ విలువలు కలిగి సేవా భావంతో కూడిన సేవలు అందించాలన్నారు. ప్రజలకు సంతృప్తికరమైన స్థాయిలో వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యుని బాధ్యత అన్నారు. విధులు సమయపాలన కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆసుపత్రుల నిర్వహణ మౌలిక సదుపాయాల కల్పన సనిటేషన్ నిర్మాణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యపరంగా అందజేసే సేవలు ఆసుపత్రి నిర్వహణ వ్యవస్థలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలో అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సింగ్ స్టూడెంట్స్ హాస్టల్ షిఫ్టింగ్ను ప్రభుత్వ ఆమోదం తెలిపినందున వరంగల్ లోని రామ్కీ ఎంక్లేవ్ లోని భవనంలో విద్యార్థులను మార్చుటకు చర్యలు తీసుకోవాలని ఏంజీఎం సూపరింటెండెంట్ ను ఆదేశించారు.నర్సంపేట నూతన జిల్లా ఆసుపత్రి వైద్య కళాశాల నిర్మాణాలు పూర్తయినందున ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన బోధన బోధన ఇతర సిబ్బంది మౌలిక వసతులు పరికరాలు ఔషధాలు సమకూర్చుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి సురేఖ ప్రభుత్వ కంటి ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో పరిశీలించిన లోపాలను వెంటనే సరి చేసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. కంటి ఆసుపత్రిలో ఐ బ్యాంకు ఏర్పాటుకు, ఆసుపత్రి భవన మరమ్మతుల కొరకు ప్రభుత్వానికి పంపుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంజీఎం, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు భరత్ కుమార్, గోపాల్, కిషన్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, ఆర్డీఓ కృష్ణవేణి, సంభందిత శాఖల అధికారులు టీజీఎమ్ఐడిసి ఈ ఈ ప్రసాద్, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# తోటకూర వర్సెస్ చామకూర..!

**నువ్వా... నేనా పోటాపోటీగా మేడ్చల్ జిల్లా రాజకీయం..!**

**సీఎం అనుచరుడిగా ఒకరు.. విరోధిగా ఇంకొకరు.**

**అభివృద్దే లక్ష్యంగా వజ్రేష్ యాదవ్..!**

**రెండుసార్లు బిఆర్ఎస్ దే పై చేయి..**

**అధికారంలో ఒకరు...ప్రజల్లో ఇంకొకరు.**

**పాలనను గాలికొదిలి బిజినెస్‌లో బిజీ అయిన మల్లన్న..!**





వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 07 మేడిపల్లి : రసవత్తరంగా సాగే రాష్ట్ర రాజకీయాలు అన్ని ఒక ఎత్తు అయితే మేడ్చల్ జిల్లాలో రాజకీయాలు ఇంకొక ఎత్తు అన్నట్టే సాగుతున్నాయి.. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.. మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ నువ్వా నేనా అన్నట్టే ప్రజల్లో తిరుగుతన్నారు.. అధికారం ఉన్నప్పటికి రాష్ట్రంలో పవర్ లో లేకపోవడంతో మల్లారెడ్డి పాలనను గాలికి వదిలేసి తన వ్యాపారాలలో బిజీ అయ్యారనే విమర్శలు గుప్పుమంటున్నాయి.. ఇదే అదునుగా.. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి దగ్గరి వ్యక్తిగా పేరున్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ మాత్రం తీరిక దొరికితే చాలు ప్రజల్లోనే ఉంటున్నారనే ప్రశంసలు రాకపోలేదు.. దీంతో ఇద్దరి నడుమనే కాదు నియోజకవర్గంలోనే తోటకూర వర్సెస్ చామకూర అన్నట్టే రెండు వర్గాలు ఏర్పడుతున్నాయనేది స్థానికంగా వినిపిస్తున్న గుసగుస..

**సీఎం అనుచరుడిగా ఒకరు.. విరోధిగా ఇంకొకరు..!**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి మల్లారెడ్డికి అసలు పొసగదనేది తెరిచిన పుస్తకమే... 2014లో ఇద్దరూ టీడీపీలో ఉన్నప్పటికీ ఆ తర్వాత పరిస్థితులు కారణంగా ఇద్దరూ వేర్వేరు పార్టీలలో చేరిపోయారు. రేవంత్ కాంగ్రెస్‌లో చేరి పీసీసీ చీఫ్ కాగా, మల్లారెడ్డి టీడీపీ మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచి బీఆర్ఎస్ లో చేరి తర్వాత మేడ్చల్ నుంచి గెలిచి కేసీఆర్ మంత్రివర్గంలో చోటు సంపాదించుకున్నారు. మల్లారెడ్డి పక్కా మాస్. పాల వ్యాపారం చేసుకునే స్థాయి నుంచి వందల కోట్ల అధిపతిగా ఎదిగారు అనేది ఆయన చెప్పిన ముచ్చటే.. ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలతో పాటు యూనివర్సిటీలు, ఆసుపత్రులు ఆయన సొంతం. మల్లారెడ్డిని ఎన్నికల్లో తట్టుకోవాలంటే మామూలు విషయం కాదని ప్రజల్లో గట్టిగా వినిపించినప్పటికి.. రేవంత్ రెడ్డికి అనుచరుడిగా పేరున్న వజ్రేష్ యాదవ్ మాత్రం మల్లారెడ్డికి దీటుగా పోటీ ఇచ్చారు.. ఆర్థికంగా బలమైన నేత.. బీసీ సామాజికవర్గానికి చెందిన నేత.. సామాజికంగా బలమైన నేత కూడా కావడంతో పార్టీ అధిష్టానం కూడా అయన వైపే మొగ్గు చూపింది.. పార్టీ నుండి బీ ఫాం ఇచ్చింది.. ఆయనకు వ్యక్తిగతంగా కూడా ప్రజల్లో మంచి పేరు ఉండటంతో పోటీకి దిగారు.. ముందడగు వేశారు.. కానీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడినప్పటికి ఏ మాత్రం కుంగి పోకుండా అణునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్నారు వజ్రేష్ యాదవ్..

**రాజకీయాలకు కొత్తేం కాదు..!**

2014 ఎన్నికల్లో తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత రేవంత్ కాంగ్రెస్ లో చేరడంతో 2018 నాటికి ఈయన కూడా హస్తం గూటికి చేరుకున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మరొకసారి మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఎన్నికల్లో ఓడినప్పటికి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో బలమైన మల్లారెడ్డితో రాజకీయంగా తలబడుతున్నారు.

**రెండు సార్లు బీఆర్ఎస్ దే పై చేయి..!**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లోనూ ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించారు. 2014లో ఎం. సుధీర్ రెడ్డి గెలవగా, 2018 ఎన్నికల్లో మల్లారెడ్డి 88 వేల ఓట్ల తేడాతో విజయం సాధించి మంత్రి అయ్యాడు. అయితే ఈ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది. కానీ ఇక్కడ గెలిచి అధికారంలో ఉన్న మల్లారెడ్డి ప్రజల్లోకి రావడం లేదు అనేది స్థానికంగా వినిపిస్తున్న మాట.. ఏ పదవి లేనప్పటికి ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి వజ్రేష్ యాదవ్ కృషి చేస్తున్నారు అని ప్రశంసలు కూడా లేకపోలేదు.. అధికారంలో ఒకరు.. ప్రజల్లో ఒకరు అనేది ఇక్కడి ప్రజల నోట మాటల్లో బలంగా వినిపిస్తుంది.



## ప్రధాని మోడీకి నూలుపోగు అందించిన ఈటెల

ఎల్బీనగర్ఆగస్టు 7(వాయిస్ టుడే)జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి నూలు పోగుల దండ తో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపి, సత్కరించిన తెలంగాణ ఎంపీలు, సత్కరించిన వారిలో ఎంపీలు ఈటల రాజేందర్ , రఘునందన్ రావు , కొండ విశ్వేశ్వర్ రెడ్డి గోడం నగేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు అండదండ బిజెపి నే అని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిది: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 189 మంది లబ్ధిదారులకు 70,50,000/- రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా అనేక మందికి లబ్ధి చేకూరుతుందని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బాన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ ,ప్రభుదాస్ దేవేందర్ రెడ్డి, చేతన మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గంధం జోష్న నాగేశ్వర్ రావు బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బన్నల ప్రవీణ్ ముదిరాజు గంధం నాగేశ్వర్ రావు, హనుమంత్ రెడ్డి ఆకుల మహేందర్ , జితేందర్ రెడ్డి,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే జ్యూస్ పాయింట్ ప్రారంభించిన డి సందీప్ రాజు



బాగ్ లింగంపల్లి:- ఆగస్టు 07బీ( వాయిస్ టూ డే) బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం పక్కన జ్యూస్ పాయింట్ ను సిపిసిసి స్టేట్ సెక్రెటరీ సందీప్ రాజు ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి అతిధులుగా దుగ్యాల వేణు, అఖిలభారత అసంఘటిత ఉద్యోగ సంఘం నాయకులు కేకేఎస్ కె మధుచంద్ర ,కేకేఎస్ సంస్థ ప్రధాన కార్యదర్శి లు పాల్గొన్నారు. ప్రోప్రైటర్ నాసు రామకృష్ణ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఆర్కే జ్యూస్ పాయింట్ ను నడుపుతున్నాను అని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన అన్ని రకాల జ్యూస్ ను ఆర్కే జ్యూస్ పాయింట్ లో అందుబాటులోకి తెచ్చినమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్, నిరంజన్,జి.నరేష్,ఎం.డి. ముస్తఫా,ధనమ్మ పాల్గొన్నారు.

## తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యం

జూబ్లీహిల్స్ ఆగస్టు 7 (వాయిస్ టుడే) తల్లి పాల వారోత్సవాలు ,ఖైర్తాబాద్ ప్రాజెక్టు, బోరబండ సెక్టార్, మధురానగర్ అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లోవ కుమారి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టాలని ,6 నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలి అని, బిడ్డకు 6 నెలలు నిండిన తర్వాత అదనపు ఆహారం తినడానికి అంగన్వాడీ కేంద్రంలో లభించే బాలామ్రుతం యొక్క ప్రాధాన్యతను వివరించారు, అలాగే %ూచీవీ;ూంష్టుం%,మరియు అంగన్వాడీ టీచర్లు,అందరూ గర్భిణులు, బాలింతలు, తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు తల్లి పాల యొక్క ప్రాధాన్యత ను వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బోరబండ సెక్టార్ సూపర్ వైజర్ లోవ కుమారి, మరియు అంగన్వాడీ టీచర్లు, %ూచీవీ;ూంష్టుం%మరియు, లోకల్ లీడర్స్ అందరూ హాజరు కావడం జరిగింది



# అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన రామకృష్ణ



కంటోన్మెంట్, ఆగస్టు 7 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వార్డ్ 3, గన్ రాక్ ఎంక్లేవ్, స్టాఫ్ రోడ్ సీతారం కాలని, మరియు వార్డ్ 1 లోని చిన్న తొకట, సంజీవయ్య నగర్ లో కంటోన్మెంట్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ జె.రామకృష్ణ బుధవారం పర్యటించారు. స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతీ సమస్యను విడతల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆయా కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు మరియు కంటోన్మెంట్ బోర్డు నిధులతోనే కంటోన్మెంట్ లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి కంటోన్మెంట్ పై చిత్త శుద్ధి ఉంటే మిగిలిన 118 నియోజక వర్గాలకు నిధులు ఇస్తున్నట్లె కంటోన్మెంట్ నియోజక వర్గానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా స్పోక్స్ పర్సన్ బి. ఎన్ శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు అరుణ్, బిజెపి శంకర్, సంతోష్ కుమార్, ఏకాంబరం, అశోక్, యాదగిరి, సిద్దార్థ్, కాలని వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై హైకోర్టు తీర్పు పట్ల హర్షం : వై.వి.



హైదరాబాద్, ఆగస్టు 7. (వాయిస్ టుడే ప్రతినిధి) పత్రికల్లో పని చేసే వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపు అక్రిడిటేషన్ కార్డుల జారీలో సవరణలు చేయాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు పై పోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రిడిటేషన్ జారీ చేయు విధానంలో గత ప్రభుత్వం విధించిన ఏబిసి డి నిబంధనల వలన చిన్న పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు అన్యాయం జరిగిం దన్నారు. చిన్న పెద్ద పత్రిక తేడా లేకుండా వర్కింగ్ జర్నలిస్టులుగా చేస్తున్న వారం దరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. జీవో నెంబర్ 239 షెడ్యూల్ ఇ లోని నిబంధనలను హైకోర్టు కొట్టు వేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. దీంతో చిన్న పెద్ద పత్రిక తేడా లేకుండా జర్నలిస్టులందరికి న్యాయం చేయాలన్నారు.



## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన బోడుప్పల్ మేయర్ అజయ్

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 07 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ 11వ డివిజన్ లో తిరుమల మీడోస్ కాలనీలో రోడ్డు పై గుంతలు వున్నా ప్రాంతాలలో వెటమిక్స్ మాకాడంతో గుంతలను పూడ్చి మరియు ట్రోలింగ్ చేసి రహదారిని నిర్మించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మరియు బోడుప్పల్ మున్సిపల్ కమీషనర్ రామలింగం, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- డ్రెయినేజీ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్,బాలాజీ నగర్,ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ వంపుగూడలో డ్రెయినేజీ సమస్యలను బుధవారం మేడ్చెల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలను మరుగున పడేశాడని,అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలను గుర్తించి మెరుగైనా పాలన అందించడమే లక్ష్యంగా ప్రజాపాలనతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం లో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అదిక నిధులు తెచ్చి ప్రజల కష్టాలను ప్రాలదోలుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తో పాటు మేడ్చెల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ,డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి దృష్టికి భగాయత్ లే అవుట్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

**మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరిన పరమేశ్వర్ రెడ్డి .. సానుకూలంగా స్పందించిన నరేందర్ రెడ్డి**

**మరోసారి ఉప్పల్ నియోజకవర్గానికి రానున్న భారీ నిధులు**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం మరోసారి భారీగా నిధులు మంజూరు కానున్నాయి. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లను ప్రభుత్వం నిర్మించనుంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని పరమేశ్వర్ రెడ్డి కలిసి భగాయత్ లే అవుట్ సమస్యలు, ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగులో ఉన్న అభివృద్ధి,కల్పించాల్సిన సౌకర్యాలు,నిర్మించాల్సిన భవనాలు, ఏర్పాటు చేయాల్సిన కాంప్లెక్స్ లు, ఇతర వాటికి సంబంధించిన అనేక అంశాలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి వివరించారు. ఉప్పల్ భగాయత్ రైతు సంఘం అధ్యక్షులు దుబ్బ నరసింహ రెడ్డి,హెచ్ఎండీఏ లే అవుట్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, నియోజకవర్గంలోని కాలనీవాసులు ఇటీవల పరమేశ్వర్ రెడ్డిని వేర్వేరుగా కలిసి వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే.

**ప్రతి డివిజన్‌లోనూ స్థలాలను గుర్తించండి: వేం నరేందర్ రెడ్డి**

ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రతి డివిజన్లో మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లను నిర్మించేందుకు కావాల్సిన స్థలాలను గుర్తించాలని వేం నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ప్రతి డివిజన్లో అన్ని రకాల అభివృద్ధి పనులతో పాటు క్రీడా ప్రాంగణాలు మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లే అవుట్‌లోని ఎనిమిదిన్నర ఎకరాల్లో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్ నిర్మాణం కూడా చేసేలా కృషి చేయనున్నట్లుగా నరేందర్ రెడ్డి తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 8 ఆగస్టు 2024



## లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను చాకచక్యంగా బయటకు తీసుకొచ్చిన పోలీసులను అభినందించిన కమిషనర్

**లిఫ్టు డోర్లు తెరుచుకోక నలభై నిమిషాల పాటు ఇబ్బంది పడ్డ విద్యార్థులు.. భయాందోళనకు గురైన ప్రజలు**

**విద్యార్థుల ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ లకు రివార్డులు అందజేసి శాలువాలతో సత్కరించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):- లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను పోలీసులు చాపచక్యంగా బయటకు తీసుకురావడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్న సంఘటన ఉప్పల్ స్కైవాక్ వద్ద మంగళవారంనాడు జరిగిన విషయం విదితమే. ఉప్పల్ రింగ్ రోడ్డు చౌరస్తాలోని స్కైవాక్ లిఫ్టులో విద్యార్థులు ఇరుక్కుపోయి దాదాపు నలభై నిమిషాల పాటు డోర్లు ఓపెన్ కాక లోపలే ఇబ్బంది పడి భయాందోళనకు గురైన ఈ ఘటనలో జ్యోతి, వాసవి, జాన్సన్ అనే ముగ్గురు విద్యార్థులు మెట్రోస్టేషన్ వైపు వెళ్లేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డులోని స్కైవాక్ లిఫ్ట్ ఎక్కారు. బయటకు వెళ్లేందుకు ఎంతసేపటికీ డోర్లు ఓపెన్ కాకపోవడంతో ఆందోళన చెంది 100కు కాల్ చేశారు. సమాచారం అందిన తక్షణమే స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు వెళ్లి లిఫ్ట్ డోర్ పగలగొట్టి విద్యార్థులను బయటకు తీసుకొచ్చారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ పెట్రో కార్ బ్లూ కోల్ట్స్ వంటి క్షేత్రస్థాయి విధి నిర్వహణలో మహిళా సిబ్బందికి కూడా మరింత ప్రాధాన్యత ఇస్తూ వారి శక్తియుక్తులను ప్రతిభను ప్రదర్శించే వారికి అవకాశం కల్పిస్తున్నారు. తద్వారా సామాన్య ప్రజలు, మహిళలు మరింత ధైర్యంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ ఉప్పల్ స్కైవాక్ వద్ద ఘటనలో మహిళా కానిస్టేబుళ్లు కూడా తోటి పురుష సిబ్బందితో పాటు శక్తివంచన లేకుండా శ్రమించి లిఫ్టులో ఇరుక్కున్న విద్యార్థులను బయటకు తీసుకురావడం సంతోషకరమన్నారు. ఈ ఘటనలో సమన్వయంతో వ్యవహరించి, ఎంతో శ్రమించి విద్యార్థులను రక్షించిన కానిస్టేబుల్ ఝాన్సీ ఇతర కానిస్టేబుళ్లను కమిషనర్ అభినందించి రివార్డులు అందజేసి వారిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఉప్పల్ స్టేషన్ హౌజ్ అధికారి ఎలక్షన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్-1 లక్ష్మీమాధవి ఇతర అధికారులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు మద్దతుగా చేనేత వస్త్రాలను దరిద్దాం

**చేనేత కార్మికులకు మద్దతుగా ఉస్మానియా విద్యార్థి నేతలు**

సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో జాతీయ విద్యార్థి సమైక్య చేరాల వంశీ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ చేనేత కార్మికులకు మద్దతుగా చేనేత వస్త్రాలను దరిద్దాం చేనేత కార్మికులకు అండగా నిలుద్దాం, చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారిద్దాం అనే నినాదంతో ల ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కంచర్ల బద్రి, సునీల్ శెట్టి, జంగిల్ దర్శన్, వలిగొండ నరసింహ, ఉదయ్ కుమార్ తాళ్ల అజయ్, వెంకటేష్, అభిలాష్, శంకర్, అనిల్,సందే ఆన్సర్,శంకర్, లతోపాటుగా పద్మశాలీ సంఘం నాయకులు బింగి బాలురాజ్, బోగా పండు రంగారావు, కటకం పండు పాల్గొన్నారు.




## వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటిన కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వం చేపట్టిన స్వచదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు వనమహోత్సవం లో భాగంగా మధుర నగర్ పార్కులో కార్పొరేటర్ సామల హేమ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనమోహోత్సవంలో భాగంగా ప్రతి పార్కుల్లో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. పచ్చదనం - పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించేలా జి హెచ్ ఎం సి కార్యాచరణ రూపొందించి 5 రోజుల పాటు రోజుకు ఒక కార్యక్రమం చేపట్టి, అధికారులతో కలిసి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి. ఏ ఈ కౌశిక్, బి అర్ ఎస్ నాయకులు శైలెందర్, మహేష్, ప్రకాష్, జాకీర్, లక్ష్మి, సరోజినీ, జాన్సి, మరియు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలతో దోమలు వ్యాధులపై అవగాహన సదస్సు

**ప్రజలకు స్వచ్ఛతపై జీహెచ్ఎంసీ అధికారులు**

శేరిలింగంపల్లి, ఆగస్టు 7(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాకులో స్వయం సహాయక సంఘాలతో కలసి, దోమల నిర్మూల కార్యక్రమంలో భాగంగా దోమలు వల్ల కలిగే వ్యాధులు గూర్చి తడి, పొడి చెత్త సేకరణలో వేర్వేరుగా చేపడుతున్న చర్యలు, ప్రజలు చేపట్టాల్సిన జాగ్రత్తలు గూర్చి, స్థానిక ప్రజలతో కలసి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని, అధికారులకు సహాయ సహకారాలు అందించి, కార్యక్రమ స్ఫూర్తిని విజయవంతం చేయాలని తెలిపార. జీహెచ్ఎంసీ అధికారులు స్థానిక ప్రజలను కోరారు. ఈ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పిఓ నాగ మల్లేశ్వరి, సీఓ పద్మ, రమా, ఆర్పీ రూప రెడ్డి, కళ్యాణి, శానిటేషన్ ఇంచార్జి రాజయ్య, ఏంటోమాలజీ సూపెర్వైజర్ అబ్దుల్ సత్తార్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# వాయనాడ్ ప్రకృతి విధ్వంసాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్



సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): వాయనాడ్ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కోరారు. ప్రజలంతా విరివిగా విరాళాలు ఇచ్చి వాయినాడు వరద బాధితులకు అండగా నిలవాలని కోరారు. వరద బాధితులకు అండగా సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం రోజు చిలకలగూడ గాంధీ విగ్రహం నుండి విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

వరదలు, కొండచరియలు విరిగిపడి సమస్తం కోల్పోయిన వాయనాడ్ బాధితుల కోసం హృదయం ఉన్న ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, అదేవిధంగా వాయనాడ్ ప్రకృతి విధ్వంసాన్ని జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని అయన డిమాండ్ చేసారు. కేరళ రాష్ట్రం వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడటం తోపాటు ఘోరమైన ప్రకృతి బీభత్సం కారణంగా 27 మంది అమాయక పిల్లలు మరియు 76 మంది మహిళలతో సహా 296 మంది ప్రాణాలను కోల్పోయారని, చాలామంది జాడలేకుండాపోయిందని, తమ ఇళ్ళ కొట్టుకుపోవడమే కాకుండా ప్రజలు జీవనోపాధిని కూడా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విపత్తులో నష్టపోయిన వారికి అవసరమైన సహాయాన్ని అందించడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వాయనాడ్ లో సిపిఐ శ్రేణులు రాత్రిపగలు లెక్కచేయక సహాయక చర్యల్లో పాల్గొంటూ బట్టలు, ఆహారం, ఔషదాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రకృతి విపత్తుతో తలక్రిందులైన వాయనాడ్ ప్రజలను తక్షణం ఆదుకోవలసిన అవసరం ఉందని, తమ జీవితాలను పునర్నిర్మించుకోవాడానికి ప్రజలు అవసరమైన సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమురెల్లి బాబు, సోమయ్య, గౌరీ నాగరాజ్, శ్రీహరి, గువ్వల మల్లేష్, రవి, యాకయ్య, సయ్యద్ గౌస్, హుస్సేన్, రవికాంత్, లెనిన్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి**



సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఒక్కరూ తమ విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి సూచించారు. తార్నాక డివిజన్ పరిదిలో బుధవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆమ్రపాలి మాట్లాడుతూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిల్పునిచ్చారు.వారానికి ఒకరోజు డ్రై డేను అమలు చేయాలని చెప్పారు. తద్వారా దోమలు, సీజనల్ వ్యాధుల నుండి దూరంగా ఉండచ్చున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీనివాస్, ఏఎంవోహెచ్ రజనీకాంత్, ఈఈ ఆశాలత, ఇతర అధికారులు, స్థానిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా బీపీ మండల్‌కు నివాళి

**బీపి మండల కమిషన్ సిఫారసులను తక్షణమే అమలు చేయాలి: ఓయూ విద్యార్థి సంఘాలు**

సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): బీపి మండల కమిషన్ ఇచ్చిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశంలో మొదటిసారిగా బీసీలకు విద్యా, ఉపాధి రంగంలో 27 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన ఆగస్టు 7ను పురస్కరించుకుని బీపీ మండల్ డేను ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ మండల్ కమిషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీపీ మండల్ విగ్రహాలను ప్రభుత్వ నిధులతో ప్రతిష్టించి, ఆయన జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీపీ మండల కు కేంద్రప్రభుత్వం భారతరత్నను ప్రకటించాలని కోరారు. తక్షణమే దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం వారికి చట్టసభల్లో రాజకీయ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఇప్పటికీ బీసీల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు ఏమాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే బీసీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన బీజేపీ గత పదేళ్లుగా బీసీలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రిజర్వేషన్లలో యాభై శాతం సీలింగ్ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం ఓబీసీ విద్యార్థులకు అందించే ఫెలోషిప్ల సంఖ్యను వెయ్యి నుంచి పదివేలకు పెంచాలని కోరారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు నెల్లి సత్య, వికాస్ యాదవ్, శ్రీకాంత్, ప్రకాశ్ ముదిరాజ్, అశ్వన్, రమేశ్, వినయ్ గౌడ్, అబిలాష్, శంకర్ యాదవ్, నాగరాజుయాదవ్, అనిల్ గౌడ్, విష్ణుయాదవ్ పాల్గొన్నారు.

## వీసీ నియామకం తర్వాతే టెండర్లు నిర్వహించాలి: కొత్తపల్లి తిరుపతి



సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో నూతన వీసీ నియామకం తర్వాతనే టెండర్లు నిర్వహించాలని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ టెండర్ల ద్వారా వివిధ పనులు హౌస్ కీపింగ్, ఔట్ సోర్సింగ్, సెక్యూరిటీ విభాగాలలో పనులు చేపట్టేందుకు యూనివర్సిటీ పలు ఏజెన్సీలకు టెండర్లను నిర్వహిస్తారని చెప్పారు. యూనివర్సిటీ నిర్వహించే టెండర్ విధానంలో లోపాలు ఉన్నాయని ఆరోపించారు. అర్హతలు కలిగిన స్థానిక అభ్యర్థులను, ఏజెన్సీలను కాదని కమీషన్ల కు కక్కుర్తి పడి కొందరు యూనివర్సిటీ ఉన్నతాధికారులు కొందరు నాన్ లోకల్ ఏజెన్సీలకు, అభ్యర్థులకు టెండర్లను కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఉన్న కమిటీలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలమైన వారు ఉన్నారని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీకి నూతన వీసీ వచ్చిన తర్వాతనే ఈ ప్రక్రియ మొత్తం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, శివ, లక్ష్మణ్, జోష్, కమలాకర్, రాజు, ప్రశాంత్, మహేష్, అంజి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమలో నియోజకవర్గానికి అభివృద్ధి పనులతో కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, ఆగస్టు 7(వాయిస్ టుడే) కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ కాలనీ లో గల పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై కాలనీలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ కాలనీలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని, తాగునీటి వసతిని మెరుగుపరచి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం పనులు చేపట్టాలని కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం కాలనీ లో పర్యటించామని తెలిపారు, కాలనీ వాసుల సమిష్టి కృషి తో కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాలని, కాలనీ లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, మంజీర తాగు నీటి వసతిని మెరుగుపరుస్తామని, దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అదేవిధంగా కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు డీఈ రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్, సైదేశ్వర్ రావు, దీపక్ కాలనీ వాసులు గోపి, సిద్దార్థ్, అరుణ్, అజిత్, ప్రభాకర్, వెంకటేశ్వరరావు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఓయూ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ డీన్‌గా ప్రొఫెసర్ శ్రీరాములు



సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ మేనేజ్మెంట్ ఫ్యాకల్టీ డీన్ గా ప్రొఫెసర్ శ్రీరాములు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన ఓయూ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన గతంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, పీజీఆర్ఆర్సీడీఈ జాయింట్ డైరెక్టర్, ఓయూ చీఫ్ వార్డెన్, ఓయూ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ (సీడీసీ) డైరెక్టర్, మేనేజ్మెంట్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ గా బాధ్యతలు నిర్వర్తించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విభాగానికి చెందిన అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు, సదస్సులు, వర్క్షాప్లు నిర్వహిస్తానని చెప్పారు. విభాగంలో పరిశోధనను పటిష్టం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సిలబస్, నూతన కోర్సులను ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీన్ ప్రొఫెసర్ వెంకటయ్య, హెడ్ ప్రొఫెసర్ సుధ, బీవోఎస్ చైర్మెన్ ప్రొఫెసర్ స్మిత సాంబ్రాని, ప్రొఫెసర్ వై. హంగీర్, డాక్టర్ విద్యాసాగర్ రావు, డాక్టర్ సమున్నత, పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లు వి. శేఖర్, ఆర్. నాగేశ్వర్రావు, సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ నాగయ్య, వివిధ ఎంబీఏ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



## మియాపూర్ డివిజన్ పరిధిలోని చర్చిల ఫాస్టర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి

### కార్పొరేటర్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, ఆగష్టు 7(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని చర్చిల ఫాస్టర్లు పలు సమస్యలను చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల చర్చిల ఫాస్టర్లు బుధవారం పలు సమస్యలను చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా కాలనీలో నెల కొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని, నూతనంగా చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించి ఆయా కాలనీల ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు స్వామి, వందన్ కుమార్ , గుడ్ ఫిలిప్, జాన్ శామ్యూల్, ఇస్సాక్, నాగేశ్వరరావు, శ్రీనివన్ షెడ్రక్ డేవిడ్ కిషోర్, విల్సన్, జాన్ రాజ్, సుకుమార్, బాలరాజ్, సువర్తరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపుల్లో పర్మిట్ రూముల వల్ల సమస్యల ఇబ్బందులు

### ఎక్సైజ్ సీఐ వేణుగోపాల్‌కు వినతి



కూకట్ పల్లి, ఆగష్టు 7(వాయిస్ టుడే) బాలానగర్ ఎక్సైజ్ పరిధిలోని మద్యం ప్రియులు పది సమస్యలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంలో సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బుధవారం రాష్ట్ర యువజన నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ బాలానగర్ ఎక్సైజ్ సీఐ సీఐ వేణు కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మిట్ గదులకు అనుమతులు ఇవ్వడం వల్ల హాలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైన్ షాపుల్లో జరుగుతున్న అవకతవకలపై చర్చించారు. గత ప్రభుత్వ వైన్ షాపులకు టెన్ బై టెన్ పర్మిట్ రూమ్ లకు అనుమతి ఇచ్చిందని, అందులో ఎటువంటి చైర్లు టేబుళ్లు ఉండకూడదని, జీఓలో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులో పర్మిట్ రూములు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వంలో పర్మిట్ గదుల నిర్వహణ తొలగించాలని, మద్యం షాపుల్లో సిట్టింగ్ వల్ల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డుపై ట్రాఫిక్ సమస్యల, శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, కావున ఇప్పటికైనా వైన్ షాప్ ల లో జరుగుతున్న అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, సిట్టింగ్ లు తీసివేయాలని వినతి పత్రం పేర్కొన్నారు. ఈ విషయమై సమస్యను త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని జిట్టా సునీల్ కుమార్ యాదవ్ తెలిపారు.



## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఏబీవీపీ నూతన కమిటీ

సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఏబీవీపీ నూతన కమిటీని బుధవారం ప్రకటించారు. కళాశాలలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా చిరంజీవి, కార్యదర్శిగా రాజశేఖర్తోతో పాటు 32 మందితో కూడిన భారీ కమిటీని ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ హైదరాబాద్ మహానగర సంఘటన మంత్రి సాధినేని రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ గత 75 ఏళ్లుగా విద్యారంగ సమస్యల పట్ల అనునిత్యం విద్యార్థులకు తోడిండి పోరాడుతోందని గుర్తు చేశారు. విద్యార్థుల్లో జాతీయ భావన పెంపొందించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, విద్యానగర్ విభాగ్ కన్వీనర్ పృథ్వీతేజ, స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్లు కమల్ సురేశ్, రాజు, నాయకులు సాయికుమార్, దృహాన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగు కిట్లను అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగష్టు 7(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో గత సంవత్సరం పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్ కిట్లను అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా అదే విధంగా బ్యాగు కిట్లను అందిఃచారు. ఈ సందర్భంగా బుధవారం బాలాజీ నగర్ డివిజన్ లోని వివేక్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులకు బ్యాగ్, కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష బాబురావు, ప్రభాకర్ గౌడ్, ముత్య పాగ శ్రీనివాస్, చైతన్య యాదవ్ మరియు స్కూల్ హెడ్ మాస్టర్ పాల్గున్నారు.



## నియోజకవర్గాల ఇన్చార్జిలు జగదీశ్వర్ గౌడ్, బండి రమేష్



శేరిలింగంపల్లి, ఆగష్టు 7(వాయిస్ టుడే) చిన్నతనంలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించేలా కృషి చేయాలి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న ప్రభుత్వ పాఠశాల కృషి అభినందనీయం బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ, ఇంచార్జ్ బండి రమేష్ మియపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని నిర్వహకులను అభినందించారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్, బండి రమేష్ ఈ విద్యార్థులను ఉదేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతగానోకృషి చేస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించేలా కృషి చేస్తుందని అన్నారు. దేశానికి వన్నె తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిదలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణను అభినందించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, కృష్ణ గౌడ్, తిరుపతి,తాంద్ర రామచందర్, శ్రీకాంత్, రవి కుమార్, రవిపాటి వెంకటేశ్వరలు,ఆలపాటి శివాజీ రావు, రవి, సత్యం, శరత్, వినయ్, వంశీ, ప్రవీణ్, శేఖర్, సాయి, వాసు, వినోద్, నాని, చిరంజీవి, బాబ్జి, శ్రీనివాస్, విజయ్, సుదర్శన్, సత్యనారాయణ, ప్రసాద్, అనిల్, లోకేష్, పద్మిని, రాంబాబు, సురేష్, నవీన్, శ్రీకాంత్, గణేష్, రాజశేఖర్, బాబు, భాస్కర్, ముఖేష్, ప్రదన ఉపాధ్యాయురాలు శ్రీమతి. వస్తుందర, యూసుఫ్, మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి చేయాలి

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగష్టు 7(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ లో నూతనంగా వీడీసీసీ రోడ్డు పనులను బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు నవజీవన్ నగర్ లో దాదాపు అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. డివిజన్ పరిధిలోని రోడ్డు పనులు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ అధికంగా ఉండే ఫ్యాన్ల తయారీ పరిశ్రమలు ఎక్కువ ఉన్నందుకు స్థానిక పరిశ్రమల యాజమాన్యం వారి పరిశ్రమకు చెందిన వాహనాల రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉంటుందని కాంట్రాక్టర్ రోడ్డు వేయడానికి 2 నెలలు గడుపు కోరారు. అందుకు కార్పొరేటర్ స్పందిస్తూ ఫ్యాన్ల తయారీ సీజన్ వరకు గడుపు ఇచ్చారు. సీజన్ ముగియగానే రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. డివిజన్ పరిధిలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పనులు పూర్తి చేసి అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ మహమ్మద్ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, నాయకులు డి. కృష్ణమూర్తి, రమేష్ నాయుడు, వెంకట్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్, వెంకటాచారి, కాలనీ అధ్యక్షులు అరుణ్ కుమార్ మరియు స్థానికులు పాల్గొన్నారు.




## యువత స్వయం ఉపాధి దిశగా దృష్టి సారించాలి

### తీగుళ్ల పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 07 (వాయిస్ టుడే ప్రతినిధి): యువత స్వయం ఉపాధి దిశగా దృష్టి సారించాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టీ. పద్మారావు గౌడ్ అన్నారు. బుధవారం రోజు సీతాఫలమండి నామాలగుండు లో ఐస్ క్రీమ్ సెంటరను ఆయన ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో నిరుద్యోగులు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కస్టమర్ల మన్నలను పొందే విధంగా సేవలు అందిస్తూ తద్వారా వ్యాపారన్ని అభివృద్ధి చేసుకోవాలనీ సూచించారు.

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కీర్తి రెడ్డి జన్మదిన ఘనం



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు,యువ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేయించి ఆమెకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బోనగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యువ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు రాయగిరి మూడో వార్డులో పల్లెర్ల యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. నా యొక్క పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి రాబోయే భావితరాలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే భాగంలో పాల్పంచుకున్నందుకు నాకు చాలా సంతోషకరమని కుంభం కీర్తి రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో మహిళల కు యువతి యువకులకు ఎలాంటి మౌలిక వసతులైన సమకూరుస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవసి రాజేంద్రప్రసాద్ జిల్లా సేవల అధ్యక్షులు సామల రవీందర్, మద్దూరి రవీందర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్ చిస్తీ, జిల్లా నాయకులు ఎండి ఫస్టియోద్దీన్,వల్లాల శేఖర్,చింతల శివకుమార్,శనిగల ఉపేందర్, చింతల అనిల్,సారా జీవన్, బొజ్జ నవీన్, ముత్యాలవెంకటేష్, సుధా గాని మధు, కొత్త చింటూ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సిఐ కరుణాకర్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 7) మంగళవారం న తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం,హైదరాబాదు నందు రాష్ట్ర డిజిపి డా.జితేందర్ చేతుల మీదుగా అశ్వరావుపేట సిఐ కరుణాకర్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.చుంచుపల్లి సిఐగా పని చేసే సమయంలో చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద ఒక మహిళ హత్యగావింపబడిన కేసులో నేరస్థలం వద్ద లభించిన కేవలం ఒక దిష్టిబొమ్మ ఆధారంగా కేసును చేదించి నిందితులకు యావజ్జీవ కారగార శిక్ష పడే విధంగా కృషి చేసినందుకు గాను సీఐ కరుణాకర్ డిజిపి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.మర్డర్ కేసులో అన్ని కోణాలలో విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేవిధంగా కృషిచేసి ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు పొందిన సీఐ కరుణాకర్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 8 ఆగస్టు 2024



## ప్రతి ఒక్కరు చెట్లు నాటి పచ్చదనం పారిశుభ్రతను కాపాడండి

**భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు**

**పెద్ద మురికి కాలువ మరమ్మతు పనులను వెంటనే చేపడతాం**

**బోనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు**

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పట్టణంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వివిధ వార్డులలో పర్యటించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేటి కార్యక్రమంలో భాగంగా పెద్ద మురికి కాలువల పూడికతీత పనులను మరియు పాత హైూల్స్ మూసివేయు పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమము యందు స్వచ్ఛందంగా పాల్గొనుటకు వచ్చిన భువనగిరి ఎమ్మెల్యే కూతురు కుంభం కీర్తి రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ అందరూ కూడా మొక్కలు నాటాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రజలందరినీ కూడా ఇందులో భాగస్వాములు కావాలని తమ ఇండ్లలో ఉన్న తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇంటీ ముందు పారిశుద్య వాహనాలకు అందజేయాలని,ఇంటి ముందు వాటర్ నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరడం జరిగిందన్నారు.అలాగే వార్డులో పెరిగే పిచ్చి మొక్కలను, డ్రైనేజీ సమస్యను ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలని కోరడం జరిగింది. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వార్డులో తిరిగే పిచ్చి కుక్కల గురించి సమాచారం సేకరించి అధికారులకు చెప్పాలన్నారు. స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మీ వార్డులో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలియజేశారు.అదేవిధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, సీజనల్ వ్యాదులు, క్రిమి కీటకాల నుండి జాగ్రత్తగా ఉండి పారిశుద్యంపై అవగాహన కలిగియుండి భువనగిరి పట్టణాన్ని రాష్ట్రంలోనే పారిశుద్ధ/రహిత పట్టణంగా తీర్చిద్దాలని, అందుకు గాను ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి,వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు,ప్రతేక అధికారులు,వార్డు అధికారులు,మహిళలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులమని చెప్పి విద్యార్థులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన నలుగురి అరెస్టు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 7: ఆదివారం రోజున సాయంత్రం సమయంలో కొత్తగూడెంకు చెందిన విద్యార్థులైన ఆకాష్,తరుణ్ జస్వంత్ రాజు అను ముగ్గురు వ్యక్తులు రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ పాయింట్ జంక్షన్ వద్ద నేషనల్ హైవే మెయిన్ రోడ్డు దగ్గర రీల్స్ తీస్తుంటే వారిని చూసిన పెనగడపకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో వస్తూ వారిని బెదిరించి మేము పోలీసులమని చెప్పి,మీరు ఇక్కడ ఎందుకు ఫోటోలు దిగుతున్నారు,మీరు గంజాయి బ్యాచ్ అని అంటూ వారి యొక్క ఫోటోలు తీసి,పోలీసులమని బెదిరించి వారిని డబ్బులు గురించి భయపెట్టారు. బెదిరిస్తూ వారిని తీసిన ఫోటోలను డిలీట్ చేయడానికి డబ్బులు ఇస్తేనే డిలీట్ చేస్తామని అనడంతో వీరు ముగ్గురు వారి యొక్క ఐడి కార్డు చూపించండి అని అడగడంతో ఈ నలుగురు కారులో వచ్చిన వ్యక్తులు మమ్మల్ని ఐడి కార్డు అడుగుతారా అంటూ వారిని కొట్టడం జరిగింది. నిందితులు దాడి చేస్తుండగానే ఈ ముగ్గురు విద్యార్థులు అక్కడి నుండి పారిపోయారు.ఈ విషయంపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి,విచారణ చేపట్టి నిన్న మంగళవారం నిందితులైన నలుగురు పెనగడపకు చెందిన ఎస్కే యాకూబ్ గౌరీ, ఎగ్గడి అశోక్, వడ్డే మనోజ్ పులిచర్ల శరత్ చంద్ర లను అదుపులోకి తీసుకొని విచారించి వారి వద్ద నుంచి కారు మరియు ఫోటోలు తీసిన సెల్ ఫోన్ ను స్వాధీనపరచుకొవడం జరిగింది.

అదేవిధంగా విద్యార్థులు ఇతర వ్యక్తులు ఈ విధంగా నిర్మానుష్య ప్రదేశాలకు వెళ్ళి ఫోటోషూట్స్,రీల్స్ లాంటివి తీసుకోవడం చేయకూడదని సీఐ రమేష్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కావునా ఎవరూ కూడా రోడ్ల మీద నిర్మాణంలో ఉన్న ప్రదేశాలకు, ప్రమాధకరమైన వాగులు,నదులు, చెరువులు వద్దకు వెళ్లి ఫోటోలు దిగడం రీల్స్ చేయడం వంటివి చేయొద్దని కోరారు.



## రాయికల్‌లో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో బుధవారం పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని బుధవారం చరకా యంత్రాలపై, చేనేత మగ్గాలపై వస్త్రాలను నేసిన ఆనాటి చేనేత కార్మికులైన దాసరి గంగాధర్, అనుమండ్ల భూమరాజం, దాసరి చిన్న గంగారం, కట్కం గంగారామ్, తాటిపాముల వెంకటిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ ప్రపంచానికి వస్త్రాలను అందించిన నేతన్నలు ఆనాడు చేనేత మగ్గాలపైన వారి శ్రమనంత ధారపోస్తే మూడు రోజులకు గాని ఒక చీర తయారు కాగా ఆ యొక్క వస్త్రాలను ప్రపంచానికి అందించి మానవాళి మానప్రాణాలను కాపాడారని.. మగ్గంపై చీరలను తయారుచేసిన నేతన్నలను సన్మానించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, సిరిపురం రఘు, సహాయ కార్యదర్శి జక్కుల రవి, యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మ కంటి నవీన్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ఎలిగేటి సతీష్, సహాయ కార్యదర్శిలు అనుమల్ల రవితేజ, గంట్యాల ప్రవీణ్, అష్టమవాడ పెద్దలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

### ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి) చేనేత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం రోజున జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాయగిరి క్రాస్ నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు చేనేత కార్మికుల భారీ ర్యాలీని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నేతన్నకు చేయూత, నేతన్న బీమా చెక్కులను అందించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కళను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు కామిల్ అహ్మద్, చేనేత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా వుంటుందని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.1905 లో విదేశీ వస్త్రం వద్దు స్వదేశీ వస్త్రం ముద్దు అని ఉద్యమం చేపట్టడం జరిగిందని, 2015 ఆగస్టు 7 నుండి జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.

అగ్గిపెట్టెలో పట్టే చీరలు నేసిన నేతన్నలు పస్తులుండకూడదని అన్నారు. బతుకమ్మ చీరల బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నేతన్నలకు సబ్సిడీలతో పాటు అన్ని విధాలుగా ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, బయట రాష్ట్రాల మాదిరిగా నేతన్నలకు లబ్ధిచేకూర్చేలా చేస్తామని, జి.ఎస్.టి. తగ్గించేలా కృషి చేస్తామని, నేతన్నల సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.




## న్యాయవాద దంపతులపై పోలీసుల దాడిని నిరసిస్తూ కొత్తగూడెం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**పోలీసుల తీరును మార్చుకోవాలని న్యాయవాదుల మండిపాటు**

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 7) సమాజంలో న్యాయం కోసం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై పోలీసులు దాడులకు పాల్పడడం అత్యంత దారుణమని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కోర్టు ఆవరణలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు, జనగామ జిల్లా లో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది గద్దల అమృతరావ్ వారి సతీమణి గద్దల కవిత దంపతులు తమ క్లైంటును కలవడానికి స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లగా అక్కడ పోలీసులు వారిపై దాడి చేసి కొట్టడం సహించలేని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా నేడు కొత్తగూడెం న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారని . దాడికి పాల్పడ్డ సంబంధిత పోలీసులపై చర్యలు చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావతం కాకుండా చూడాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు తోటమల్లేశ్వరరావు కార్యదర్శి ఎం ఎస్ ఆర్ రవి చంద్ర, కార్యవర్గ సభ్యులు డి రవి కుమార్, సాదిక్ పాషా ఎన్ ప్రతిభ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడే

### బురదగా మారిన ఉదండాపూర్ రిజర్వాయర్ చుట్టుపక్కల గ్రామాల రోడ్లు



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు.7 జడ్చర్ల : ప్రాణాలరచేత పెట్టుకుని వాహన చోదకుల ప్రయాణాలు రోడ్లు ఇలా ఉంటే ప్రయాణాలు చేసేదేలా అని వాహన చోదకులు ప్రశ్నిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు కురిసిన ముసురు వర్షానికి రోడ్లన్నీ బురదమయంగా మారడంతో వాటిపై ప్రయాణం చేయడానికి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జడ్చర్ల నియోజకవర్గం లోని ఉదండాపూర్ రిజర్వాయర్ చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే రోడ్లు దారుణంగా తయారయ్యాయి. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం మట్టి తదితర వస్తు సామాగ్రి తరలింపు కోసం భారీ వాహనాలను బిటి రోడ్లపై అతివేగంగా నడపడంతో అవి పూర్తిగా ధ్వంసమై మట్టి రోడ్లుగా మారాయి. రిజర్వాయర్ నిర్మాణం పనులు కొనసాగినంత కాలం రోడ్ల నిర్వహణ కొంత మెరుగ్గా ఉండేది. ఆ సమయంలో రిజర్వాయర్ నిర్మాణ కాంట్రాక్టర్లు రోడ్ల మెయింటెనెన్స్ బాధ్యతలు నిర్వర్తించేవారు. రిజర్వాయర్ నిర్మాణ పనుల నిలుపుదలతో రోడ్ల ఆలనా పాలనా కరువైంది. దాంతో అవి ప్రయాణాలకు పనికిరాకుండాపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శిథిలమైన రోడ్లను పునర్నిర్మించి రవాణా సదుపాయాలు మెరుగుపరచాలని కిష్టారం గ్రామం యువ నాయకుడు ఎస్ శ్రీనివాసులు కోరుకుంటున్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాలపై జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 7 2024 (వాయిస్ టుడే) : యువత చెడు అలవాట్లకు మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తెలిపారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశానుసారం, మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆంటీ - నార్కోటిక్ అవేర్నెస్ కార్యక్రమం లో భాగంగా తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి తదితర మాదగద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని సీఐ అన్నారు. పిల్లలను గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసి కొనవద్దని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా శ్రద్ధగా చదువుకొని మంచి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకులు సాలిగామా బానయ్య, సిరంగి శంకర్, ఎండి ఈసా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్వయం ఉపాధి వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 7) కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు తేదీ. బుధవారం న సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ మొదలగు వృత్తి విద్య శిక్షణను ఆర్థిక సంవత్సరం 2023-24లో పూర్తి చేసిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి షాలెం రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉండాలని అలాగే నిరుద్యోగతను తగ్గించుటకు మహిళలకు, గృహిణులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఈ వృత్తి శిక్షణను నేర్చుకున్న మహిళలు తమ ద్వారా ఇతరులకు జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులలో చేరిన మహిళలు మరియు గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు బ్యూటిషన్ కోర్సులలో వృత్తి శిక్షణను పొందిన మొత్తం 375 మంది మహిళలకు గాను 206 మంది మహిళలకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు రుద్రంపూర్ గౌతమ్ పూర్, రామవరం ములుగు గూడెం మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. గురువారం న సత్తుపల్లి నందు శిక్షణ పొందిన మిగిలిన 159 మంది మహిళలకు సత్తుపల్లి లోని వివిధ సేవా సెంటర్ నందు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణలో సీనియర్ పిఓ ఎం. మురళి, భవాని రవీందర్, డి. శివ కుమార్ సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ (హైదరాబాద్) బి.నరేష్, ఖాదీ గ్రామ ఉద్యోగ్ మహా విద్యాలయ అధికారి, సిహెచ్.సాగర్ కొత్తగూడెం ఏరియా సేవ కో-ఆర్డినేటర్ , సేవా సెక్రటరీలు అనిత, ఇతర వృత్తి శిక్షణ ఇచ్చు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.



# గీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతి



కరీంనగర్ ఆగష్టు 07(వాయిస్ టుడే )తెలంగాణ రాష్ట్రంలో గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అలాగే సర్వాయి పాపన్న కోటను పర్యాటక కేంద్రంగా చెయ్యాలని కోరుతూ ఈరోజు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో లో సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని సర్వాయి పాపన్న గీతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరుశురాం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పరశురాం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గీతా వృత్తి ద్వారా ప్రతిరోజు ఎక్కడో ఒక చోట చెట్లపై నుండి పడి మరణిస్తూ నారని గాయాల పాలే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఇబ్బందులకు గురవుతున్నారని వీరికి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన కోరారు. చెట్లపొయ్యి నుండి పడి మరణించిన వారికి 25 వేల దహన ఖర్చులకు చెల్లించాలని తక్షణ సాయం కింద లక్ష రూపాయలు ఇవ్వాలని మరియు గాయపడి చికిత్స పొందుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఇస్తున్న పదిహేను వేల రూపాయలు 50 వేలకు పెంచాలని ఆయన పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న ఎక్సిగ్రేషియా గీత కార్పొరేషన్ ద్వారా వెంటనే విడుదల చేసి గీత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ గ్రామాన బెల్ట్ షాప్ ల వల్ల గీత కార్మికుల కుటుంబాలు వారి పిల్లల లను పోషించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బెల్టు షాపులను మూసివేయాలని అన్నారు. అలాగే గుడుంబా గంజాయి రక్కసిని అడ్డుకోవాలన్నారు. నీరా కేఫులను తాడి కార్పొరేషన్ కు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వం ఒక నీర కేసును ఏర్పాటు చేయాలని వారు కోరారు. స్పందించిన మంత్రి వెంటనే సర్వాయి పాపన్న గౌడ్ గుట్టల అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు కేటాయిస్తానని హామీ ఇచ్చినారు. అలాగే సర్వాయి పాపన్న గుట్ట వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా నాని తెలిపారు ఈ వినతి పత్ర సమర్పణ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురామ్ గౌడ్ వ్యవస్థాపక సభ్యులు సంపునూరు మల్లేశం గౌడ్ కలర్ సత్తన్న గౌడ్ సింగం సత్తయ్య గౌడ్ గోపగోని సారయ్య గౌడ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ ఉపాధ్యక్షులు బుర్ర పర్ష రామ్ గౌడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామ్ శంకర్ గౌడ్ జిల్లా జనరల్ సెక్రెటరీ రాయమల్లు గౌడ్ బుర్ర నర్సయ్య గౌడ్ కరీంనగర్ మండల అధ్యక్షులు బుర్ర గంగయ్య గౌడ్ కొత్తపల్లి మండల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు దేవేందర్ గౌడ్ పోతారం తాజా మాజీ సర్పంచ్ సాయన్న గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి


### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఆగష్టు 07(వాయిస్ టుడే )కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై నిర్వహించిన డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 -25 అన్యువల్ క్రెడిట్ ప్లాన్ ద్వారా 3499.81 కోట్ల ప్రగతిని సాధించడం జరిగిందని, అదేవిధంగా 1-4-2024 నుండి 30-06-2024 వరకు ముద్రా లోన్ ద్వారా 53.98కోట్ల లక్ష్యం సాధించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై రైతులు ఎక్కడ ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని, వివిధ శాఖలలో ఇన్ అపరేటివ్ గా ఉన్న బ్యాంకు ఖాతాల నుండి జరిపే లావాదేవీలు కలెక్టర్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ముద్రా, విశ్వకర్మ తదితర ఋణాల మంజూరులో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం ఆంజనేయులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డి ఆర్ డి ఓ శ్రీధర్, డిఎఓ , జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎమ్ నవీన్, డిడబ్ల్యూఓ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రవేశపెట్టిన మహోత్తర పథకం కళ్యాణ లక్ష్మి

**డిసెంబర్ 9 నుంచి జరిగిన పెళ్లిలన్నింటికీ తులం బంగారం ఇవ్వాలి**

**ఆపద వస్తే అన్న అంటే నేనున్నా అంటానుం: హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**



జమ్మికుంట ఆగస్టు 7 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజరాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మండలంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి చెక్కున పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఉపశమనం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో కల్యాణ లక్ష్మి పథకం 50వేలతో మొదలై క్రమేపి 75 వేల నుంచి లక్ష 116 లు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. దీంతోపాటు హుజురాబాద్ నియోజకవర్గం లో ఏ కుటుంబానికి కష్టం వచ్చిన అన్నా అంటే నేనున్నానంటూ ఇలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, పి ఎ సీ ఎస్ చెర్మన్ పొనగంటి సంపత్ జమ్మికుంట కౌన్సిలర్లతోపాటు అధికారులు పాల్గొన్నారు.

# బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్



జమ్మికుంట ఆగస్టు 7 (వాయిస్ టుడే): ఆరుగాలం కష్టించి విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులను అన్ని విధాల దోపిడీ చేస్తున్న బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనోత్పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై సాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన ఉత్పత్తి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,ఎలాంటి రక్షణ చట్టం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలకు విత్తనాలను అందిస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. ఇక్కడి వాతావరణం సమ శీతోష్ణస్థితి కారణంగా విత్తనాలను గత రెండు దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్నారన్నారు. విత్తన రైతులకు పటిష్ట చట్టం లేకపోవడం వలన విత్తన కంపెనీల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. 1966 లో చేసిన చట్టమే నేటికీ అమలు అవుతుందని, ఆనాడు విదేశాల నుండి దిగుమతి కోసం చేసిన చట్టమని ఇప్పుడు మనం ఎగుమతి చేసే స్థాయికి వచ్చామని పటిష్ట రైతు రక్షణ చట్టం అవసరం అన్నారు. రాష్ట్రంలో పత్తి విత్తనాలు వరి విత్తనాలు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే రైతులు ఉన్నారన్నారు.పంట నష్టపోయిన రైతులకు కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలన్నారు. జర్మనేషన్ టెస్టు రైతుల ముందే చేయాలని డిమాండ్ చేశారు. లాభాలన్నీ కంపెనీలకు వెళితే నష్టాలు రైతులు అనుభవిస్తున్నారని తద్వారా విత్తనోత్పత్తి రైతులు ఆత్మహత్యలు కూడా ఈ కాలంలో బాగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విత్తన కంపెనీలు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఉత్పత్తి ఒప్పందం కంపెనీ రైతులతో చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ప్రమోటర్లను నియమించుకొని వారిద్వారా రైతులతో విత్తన ఉత్పత్తి సాగిస్తున్నాయన్నారు. విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయని, రైతుల నుండి సేకరించే విత్తనాలకు న్యాయమైన ధర నిర్ణయించకుండా కంపెనీలు దోపిడీ చేస్తున్నాయన్నారు రైతు నుండి విత్తనం సేకరించిన తర్వాత మూడు మాసాలైన డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. గద్వాల జిల్లాలో 50వేల ఎకరాలలో నాణ్యతలేని ఆడ,మగ విత్తనాలు ఇవ్వడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. నాణ్యత లేని విత్తనాల మూలంగా ఏటా ఆరు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి అన్నారు. తద్వారా రైతులు పెట్టుబడిని సైతం నష్టపోతున్నారని, 2014 నుండి మార్చి 24 వరకు వేల కేసులను విజిలెన్స్ శాఖ పట్టుకుందన్నారు. అయినప్పటికీ అధికారుల అండదండలతో కల్తీ విత్తన వ్యాపారం కొనసాగుతూనే ఉందన్నారు. రాష్ట్రాన్ని విత్తన గోదాముగా మారుస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విత్తన ఉత్పత్తి అభివృద్ధికి ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. విత్తన రైతుకు సాంకేతిక సలహాలు,వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలని డిమాండ్ చేశారు.పంట వేయడానికి ముందే విత్తన సేకరణ ధరను నిర్ణయించి అమలు చేయాలన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించాలన్నారు. విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం కంపెనీలే చెల్లించాలన్నారు. విత్తన రైతులకు శాస్త్రవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇప్పించాలన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విత్తన రైతులకు పెట్టుబడికి అనుగుణంగా బ్యాంకులో సహకార సంఘాలు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కురి వాసుదేవ రెడ్డి, చల్లారపు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు, గుండేటి వాసుదేవ్, సహాయ కార్యదర్శి శీలం అశోక్, జునూతుల జనార్దన్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చేలుపూరి రాములు, కాయిత లింగారెడ్డి,రమాదేవి, పిట్టల తిరుపతి, దాసరి మొగిలి, యుగంధర్ రెడ్డి, భీమిరే రాజు, చంద్రమౌళి, నంద రాజయ్య, రజిత, లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విత్తన రైతు ప్రతినిధులు హాజరైనారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

మక్తల్ అక్టోబర్ 07 వాయిస్ టుడే ప్రతినిధి: లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో స్థానిక మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ మఠం వాదిరాజ్ ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా... అధ్యక్షుడు డీవీ చారి ఆధ్వర్యంలో సుమారు 50 మందిపైగా బాలింతలు, గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేశ్ గౌడ్... తల్లిపాల విశిష్టత వివరించారు. పుట్టిన బిడ్డకు గంటలోనే ముర్రు పాలు తాగించాలని, దీంతో ఎక్కువ రోగనిరోధక శక్తి అందుతుందని తెలిపారు. చిన్న పిల్లలకు తల్లిపాలు శ్రేష్టమైనవని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, రమేష్ రావు డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డిస్ట్రిక్ట్ అంబాదాస్ రావు డిస్టిక్ కోఆర్డినేటర్ గవినోళ్ల జైపాల్ రెడ్డి, కర్ని స్వామి, కట్టా వెంకటేష్, మామిళ్ల పృథ్వీరాజ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం, ఆత్మీయుల భారీ ర్యాలీ..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సిల్క్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో మరియు యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం మరియు అఖిలభారత పద్మశాలి అన్న సత్రం యాదగిరిగుట్ట వారి ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వర్తించారు ఇట్టి కార్యక్రమానికి చేనేత సహకార సంఘం అధ్యక్షులు నార నరేందర్ కార్యదర్శి మెరుగు కిష్టయ్య చేనేత సమస్యల మీద త్రిఫ్ట్ ఫండ్ స్కీం మరియు యారన్ సబ్సిడీ సబ్సిడీ స్కీమ్ మరియు చేనేత కళాకారులకు హౌస్ కం వర్క్ షెడ్ స్కీం మరియు హెల్త్ స్కీమ్ నేతన్న బీమా స్కీమ్ మరియు చేనేత సంఘంలో నిలువ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయుటకు ప్రభుత్వానికి విన్నవించుకోవడంలో భాగంగా స్థానిక విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి చేనేత కళా కారులం మరియు పద్మశాలి కులస్తులం అందరం కలిసి ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎమ్మార్వో కి పైన తెలిపిన సమస్యల పైన మెమొండనా ఇచ్చారు ఇట్టి కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట అఖిలభారత పద్మశాలి అన్న సత్రం కార్యనిర్వహక అధ్యక్షులు దీకొండ జోగయ్య ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ కోశాధికారి బడుగు మల్లేశం సత్ర కమిటీ హాల్లో జరిగిన చేనేత మహిళా చేనేత వృత్తిపైన ఉన్నవారందరినీ శాలువాలతో సన్మానించారు స్థానిక పట్టణ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేష్ మరియు కోశాధికారి మెరుగు మధుసూదన్ మాట్లాడుతూ మన చేనేత వస్త్రాలను వారానికి ఒకసారి మనమందరము తప్పనిసరిగా ధరించవలెనని ప్రతి గ్రామములోనూ ధరించవలెనని ప్రతి గ్రామములో ప్రతి ఒక్కరూ నిర్ణయించుకోవాలని తెలియజేశారు దీనివలన చేనేత కళాకారులందరికి పని కల్పించినట్టు ఉంటదని చెప్పారు ఈ కార్యక్రమాన్ని సంఘం మేనేజర్ గంజి సూర్యనారాయణ మాట్లాడుతూ సమస్యలన్నింటికీ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేసి వాటి సమస్యలపై పరిష్కారం కొరకు కృషి చేస్తానని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు పులగం కైలాసం అంకం నరసింహ గుజ్జ బలరాం ఎక్కడ దేవి నరహరి ఎర్రగుంట శేఖర్ భోగపురుషోత్తం పులగం చక్రపాణి ,బొమ్మ సూర్యనారాయణ బొగ పురుషోత్తం,గుజ్జనిర్మల, రచ్చ లక్ష్మీబాయి, ,ఎక్కలాదేవి భాస్కర, బొమ్మ బాగ్యమ్మ, లత , లక్ష్మీ ,అనిత , ఉమ , లెనిన్, కృష్ణ,తదితరులు పద్మశాలీలు అధికంగా పాల్గొన్నారు.




## 9వ జాతీయ ఓబీసీ మహా సభలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

కరీంనగర్ ఆగష్టు 07(వాయిస్ టుడే) అమృత్ సర్ లో జరిగిన 9వ జాతీయ ఓబీసీ మహా సభలో కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 7 ఓబీసీ ల తలరాత మార్చిన రోజు అని అన్నారు. మండల కమిషన్ కృషితోనే ఓబీసీ లకు రిజర్వేషన్లు వచ్చాయని గుర్తుచేశారు. అందుకు ప్రతి సంవత్సరం అదే రోజున జాతీయ ఓబీసీ మహా సభలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి 50 శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్, నాయకులు బోనేల భాస్కర్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మాజీ సర్పంచ్ సంబ లక్ష్మి రాజం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 7: రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో బోయినపల్లి మాజీ సర్పంచ్ సంబ లక్ష్మీ రాజం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు పూల బొకే అందజేశారు. బోయినపల్లి గ్రామం లోని అభివృద్ధి పనులపై మంత్రికి వివరించారు. ఆయనతోపాటు అమ్మిగల్ల బాబు ఉన్నారు.



